
నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES

# నేడు కొడంగల్‌కు మంత్రి కేటీఆర్ రాక



- బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం
- సాయంత్రం 5 గంటలకు కొడంగల్‌లో రోడ్ షో
- కేటీఆర్ దత్తతతో మారిన కొడంగల్ నియోజకవర్గ రూపురేఖలు
- కొడంగల్ అభివృద్ధికి రూ.2 వేల కోట్లకుపైగా నిధులు

6

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నేడు కొడంగల్‌కు రానున్నారు. బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్‌లో రోడ్ షోలో పాల్గొని ప్రసంగించనున్నారు. నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని రూ.2 వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన మంత్రి కేటీఆర్ రానుండడంతో అపూర్వ స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

– వికారాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)




కొడంగల్‌లోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి

# కొడంగల్‌లో.. ప్రగతి కాంతులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

- అద్భుతంగా అభివృద్ధి చెందిన కొడంగల్ నియోజకవర్గం
- రూ.2 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- మున్సిపాలిటీలు, గ్రామాలు, తండాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు
- అందుబాటులోకి కోస్గిలో బస్‌డిపో.. కొడంగల్, దౌల్తాబాద్, మద్దూర్, కోస్గిలో డిగ్రీ, జూనియర్ కళాశాలు, గురుకులాల ఏర్పాటు
- ఎకరంన్నర స్థలంలో బంజారా భవన్
- కొడంగల్, కోస్గి, మద్దూర్ మండలాల్లో అధునాతన దవాఖానల నిర్మాణం
- అన్ని హంగులతో మున్సిపాలిటీ భవనాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అభివృద్ధిలో పరుగులు తీస్తున్న కొడంగల్ నియోజకవర్గం రూపురేఖలు మారాయి. ఒకప్పుడు వెనుకబడిన ఈ ప్రాంతానికి ఐదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రూ.2 వేల కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అన్ని హంగులతో కొడంగల్, కోస్గి మున్సిపాలిటీ భవనాలను నిర్మించింది. మున్సిపాలిటీలు, గ్రామాలు, తండాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలతో అద్భుతంగా మారాయి. కోస్గి మున్సిపల్ పరిధిలో నిర్మించిన బస్‌డిపో అందుబాటులోకి వచ్చింది. రూ.19కోట్ల నిధులతో కొడంగల్, కోస్గిలో 50 పడకల దవాఖానలు, మద్దూర్‌లో 30 పడకల దవాఖానను అధునాతన హంగులతో నిర్మించడంతో పాటు కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలందుతున్నాయి. 'మిషన్ భగీరథ'తో 220 గ్రామాలకు తాగునీటి సరఫరా అవుతున్నది. 'పల్లె, పట్టణ ప్రగతి'తో గ్రామాలు, మున్సిపాలిటీల్లో పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్‌లు, వైకుంఠధామాలు, కంపోస్టు షెడ్లను నిర్మించారు. రూ.39కోట్లతో 'మిషన్ కాకతీయ'తో చెరువులు, కుంటల పునరుద్ధరణ, రూ.60కోట్లతో 17 చెక్ డ్యాంలు నిర్మించడంతో నియోజకవర్గంలో నీటి నిల్వలు పెరిగి సాగు విస్తీర్ణమూ పెరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల నిర్మాణంతో ఎంతో మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. కొడంగల్, మద్దూర్‌లలో డిగ్రీ కళాశాలల నూతన భవనాలు, దౌల్తాబాద్‌లో జూనియర్ కళాశాలలను నిర్మించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎకరంన్నర స్థలంలో బంజారా భవన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. త్వరితగతిన నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– కొడంగల్, నవంబర్ 8

8



దౌల్తాబాద్ మండలంలోని మినీ ట్యాంక్ బండ్



చిట్లపల్లి గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు.. 6 గ్యారెంటీలు మోసమే..

6

రేవంత్‌రెడ్డి వల్ల కొడంగల్‌కు ఒరిగిందేమీ లేదు

ప్రలోభాలకు లొంగకండి.. కారుగుర్తుకు ఓటేసి అభివృద్ధికే పట్టం కట్టండి

ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధిలేదు.. అధికారం కోసం కుమ్ములాటలు

కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచారంలో మంత్రి మహేందర్‌రెడ్డి

## ఎలమంద మురువంగ..

బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు జీవం పోసింది. సబ్బండ వర్ణాల ఉపాధి కోసం ఆర్థికంగా చేయూతనందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నది. గొల్లకురుమల బతుకులు మారాలి.. వలసలు ఆగాలె.. వలస వెళ్లినవారు వాపస్ రావాలె అన్న సదుద్దేశంతో 'సబ్సిడీ గొర్రెల పంపిణీ' పథకానికి శ్రీకారం చుట్టింది. ఒక్కో యూనిట్‌కు ఒక పొట్టేలు, 20 గొర్రెలను అందించడంతో ఏటేటా రెట్టింపై సిరులు కురుస్తుండడంతో గొల్లకురుమల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయి. జీవాలు అనారోగ్యానికి గురైతే సత్వరం వైద్యం అందించేందుకు సంచార వాహనాలను సమకూర్చింది. ఒకప్పుడు బతుకుదెరువు లేక వలస వెళ్లినవారు సైతం ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సొంతూళ్లకు తిరిగొచ్చారు. వికారాబాద్ జిల్లాలో మొదటి విడుతలో భాగంగా 11,333 మంది లబ్ధిదారులకు రూ.125 కోట్ల విలువ చేసే 2.76 లక్షల గొర్రెలను రాష్ట్ర సర్కార్ పంపిణీ చేసింది. నాలుగేండ్లలో రెట్టింపైన 4.20 లక్షల గొర్రెలను విక్రయించడంతో రూ.252 కోట్లకుపైగా గొల్లకురుమల ఆదాయం పెరిగింది. రెండో విడుతలోనూ 400 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసి అండగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా 22,643 మంది గొర్రెల పెంపకందారులు ఉండగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ గొర్రెలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.

– వికారాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)

- సబ్సిడీ గొర్రెలతో వికారాబాద్ జిల్లాలో రూ.252 కోట్లకుపైగా ఆదాయం
- నాలుగేండ్లలో 4.20 లక్షల వరకు గొర్రెల విక్రయం
- రూ.125 కోట్లతో 11,333 యూనిట్ల సబ్సిడీ గొర్రెలు
- ఒక్కో లబ్ధిదారుడికి 21 గొర్రెల పంపిణీ
- జిల్లాలో 22,643 మంది గొర్రెల పెంపకందారులు
- రెండో విడతలో 400 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పూర్తి
- గొల్ల, కురుమల జీవితాల్లో వెలుగులు



## పండుగలా.. నామినేషన్లు

వికారాబాద్ జిల్లాలో బుధవారం నామినేషన్ల పర్వం కొనసాగింది. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో బీఆర్ఎస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్.. ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్‌ను అందజేశారు. బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి తరపున ఆయన భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదినీదేవి తాండూరు ఎన్నికల అధికారికి మొదటి సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.



నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్, ఎంపీ రంజిత్‌రెడ్డి

III